తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ సోమవారం 27-02-2024 పేజీల్-12

# బీఆర్ఎస్‌కు తీగల కృష్ణారెడ్డి రాజీనామా

లోక్ సభ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు కారు దిగి హస్తం పార్టీలో చేరారు. తాజాగా.. బీఆర్ఎస్‌కు మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి రాజీనామా చేశారు. కృష్ణారెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో అధిష్టానం తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ నెల 27న చేవెళ్లలో కాంగ్రెస్ నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఆమె సమక్షంలో తీగల కృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ సభలోనే ప్రియాంక సమక్షంలో తీగల ఫ్యామిలీ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే తీగల కృష్ణారెడ్డి లైన్ క్లియర్ చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యి కాంగ్రెస్‌లో జాయినింగ్‌కు రంగం సిద్ధం చేసుకున్నారు. కాగా, తీగల కృష్ణారెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నుండి పోటీ చేయాలని భావించారు.



# ఆర్టీసీ విలీనానికి 'అపాయింటెడ్ డే' ప్రకటించలేదు

## మహిళా కండక్టర్లపై పనిభారం చాలా పెరిగింది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ రాశారు. కార్మికులు, ఉద్యోగుల భద్రత, సంస్థ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు వీలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసిన విషయం మీకు తెలిసిందే.గత ఏడాది చివరి అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించిన ఆర్టీసీ విలీన బిల్లును కొన్ని వివరణలు కోరుతూ, గవర్నర్ మొదట ఆమోదించలేదు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వడంతో పాటు, ఆర్టీసీ కార్మికులతో కలిసి తెచ్చిన వత్తిడి ఫలితంగా గవర్నర్ బిల్లును ఆమోదించింది. శాసనసభ,

మిగతా 2లో..



## మీడియా అకాడమీ ఛైర్మన్‌గా

# శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డిని నియమించింది. ఆయన రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు స్పెషల్ సెక్రటరీ ఎం.హనుమంత రావు ఆదివారం నాడు ఉత్తర్వులు జారీచేశారు. శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఏపీలో చంద్రబాబు హయాంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా పనిచేశారు. అంతేకాకుండా.. గతంలో విశాలాంధ్ర పత్రికకు సంపాదకులుగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి..

మిగతా 2లో..





## హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు

# మరో షాక్..

## కాంగ్రెస్‌లో చేరిన డిప్యూటీ మేయర్

తెలంగాణలో బీఆర్ఎస్ కు వరుసగా షాకులు తగులుతున్నాయి. చాలా మంది నేతలు కారు దిగిపోతున్నారు. హస్తం గూటికి చేరుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గులాబీ పార్టీకి మరో షాక్ తగిలింది. గ్రేటర్ హైదరాబాద్ లో గులాబీ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత కాంగ్రెస్ లో చేరారు. ఆమె భర్త బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ స్టేట్ ఛైర్మన్ శోభన్ రెడ్డి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇలా కీలక నేతలు బీఆర్ఎస్ ను వీడి షాకిచ్చారు.


మిగతా 2లో..

# 2 వేల కోట్ల డ్రగ్ రాకెట్ గుట్టురట్టు

## ప్రముఖ తమిళ సినీ నిర్మాత కీలక సూత్రధారి

దేశంలో మరో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టయ్యింది. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ చేపట్టిన ఆపరేషన్‌లో అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్‌ను అధికారులు చేధించారు. ఈ డ్రగ్ ముఠా వ్యవహారంలో తమిళనాడులోని ఓ ప్రముఖ సినీ నిర్మాత కీలక సూత్రధారిగా అధికారులు గుర్తించారు. ప్రస్తుతం అతడు పరారీ ఉన్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూడోపెడ్రిన్‌కు ఇతర

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు మరో షాక్..

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ లోకి పలుపురు నేతలు చేరారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత , శోభన్ రెడ్డి దంపతులకు ఆమె కాంగ్రెస్ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ లో తెలంగాణ ఉద్యమ నాయకులకు న్యాయం జరగడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై పరోక్షంగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అధిష్టానం తీరుపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ లో నేతలపై చేరికలపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధిష్టానం తీరుపై విమర్శలు చేశారు. గులాబీ పార్టీలో అవమానాలు భరించలేక చాలా మంది ఆ పార్టీని వీడుతున్నారని తెలిపారు. తమకు కాంగ్రెస్ లోనే తగిన గౌరవం దక్కుతుందని భావిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ చేరిన నేతలందరికీ సరైన గౌరవం , గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ విలీనానికి 'అపాయింటెడ్ డే' ప్రకటించలేదు

మొదటిపేజీ తరువాయి..

గవర్నర్ ఆమోదించిన బిల్లును అమలు చేసే 'అపాయింటెడ్ డే' మాత్రమే మిగిలి ఉంది. ఎన్నికల కోడ్ రావడంతో మా ప్రభుత్వం విలీన నిర్ణయాన్ని అమలు చేసే 'అపాయింటెడ్ డే' నిర్వహించలేకపోయింది. ఎన్నికలు పూర్తయిన వెంటనే 'అపాయింటెడ్ దే' అమలు చేస్తామని బీఆర్ఎస్ నాడు స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో కూడా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విలీన బిల్లును అమలు చేసి, ఆర్టీసీని ప్రభుత్వంలో కలుపుతామని, కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని ఇచ్చిన హామీని మీ దృష్టికి తెస్తున్నాని హరీష్ రావు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర నెలలు దాటినా, ఇంత వరకు ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించిన 'అపాయింటెడ్ దే' ప్రకటించలేదనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. వాస్తవంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించిన నాడే, ఆర్టీసీ విలీనానికి సంబంధించిన జీవో విడుదల చేస్తారని కార్మికులు, ఉద్యోగులు ఆశించారు. కానీ నేటి వరకు విలీనానికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ముఖ్యంగా మహిళా కండక్టర్లపై పనిభారం చాలా పెరిగింది. బస్సుల్లో ఎక్కువ మంది మహిళలు ఉండడంతో ఓవర్ లోడ్ వెహికిల్ నడపలేక డ్రైవర్లు, కిక్కిరిసిన బస్సుల్లో కలియ తిరుగుతూ టికెట్లు ఇవ్వడానికి కండక్టర్లు ఎంతో శ్రమించాల్సి వస్తున్నది. డ్రైవర్లు ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తున్నది. వారి అదనపు శ్రమను దృష్టిలో పెట్టుకుని అయినా వెంటనే 'అపాయింటెడ్ దే'ని ప్రకటించి, విలీన జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం మార్చి నెల నుంచైనా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లించాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం 1000 డీజిల్ బస్సులను కొనుగోలు చేయడంతో పాటు, 500 ఎలక్ట్రిక్ బస్సులను కిరాయికి కూడా తెప్పించింది. వాటిని కూడా మీరే ఇటీవల ప్రారంభించారు. పెరిగిన మహిళల రద్దీని దృష్టిలో పెట్టుకుని మరో 2000 బస్సులను అదనంగా కొనుగోలు చేయాలని కోరుతున్నాను. 2013లో జారీ చేసిన పీఆర్సీ బాండ్స్ కు పేమెంటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. మీరు చెప్పిన విధంగానే బాండ్స్ కు అనుగుణంగా నగదు చెల్లింపులు చేయాలని కోరుతున్నాను. అదనపు బస్సులు సమకూర్చే విషయంలో, పీఆర్సీ బాండ్స్ చెల్లించే విషయంలో మీరే స్వయంగా చొరవ చూపగలరని విన్నవించుకుంటున్నట్లు హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు.

## వేసవి తాగునీటి ఎద్దడిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

రూ.2.02 కోట్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కువ నిధులు కేటాయించిన ఎమ్మెల్యేగా గుర్తింపు

వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు వనపర్తి.ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.ఈ మేరకు ఆదివారం ఉదయం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో తాగునీటికీ ఎలాంటి సమస్యలు



రాకుండా ఉండాలని,అందుకు కావలసిన తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఆర్ డబ్ల్యూ ఎస్ , మిషన్ భగీరథ ఈఈ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కావలసిన నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి ముందుగా రూ.2కోట్ల 2లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన ప్రణాళికలను వెంటనే తయారుచేసి అమలు చేయాలన్నారు.బోరు బావులు తవ్వించుట, పాత సమస్యల పరిష్కారం, పలు మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఈఈ మేఘా రెడ్డి, ఖిల్లా ఘణపురం ఏఈ.రవీందర్, పెద్దమందడి ఏఈ.హరీష్ లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**

తన వ్యక్తిగత భద్రత అధికారి జగదీశ్వర్ రెడ్డి తండ్రి గొంది చెన్నకేశవరెడ్డి ఈనెల 15వ తేదీన మృతి చెందారు.ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం చెన్నకేశవరెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని,చిత్రపటం వద్ద ఎమ్మెల్యే నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి,పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, గట్ల కానాపురం ఎంపీటీసీ సభ్యుడు దామోదర్,ఖిల్లా ఘనపురం మండల సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి,పొల్కే పహాడ్ మాజీ సర్పంచ్ సత్య శ్రీల రెడ్డి,శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రాజు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 2 వేల కోట్ల డ్రగ్ రాకెట్ గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి..

దేశాల్లో డిమాండ్ ఎక్కువ. మెథాంఫేటమిన్ తయారీలో దీన్ని ఉపయోగిస్తారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో సూడోపెడ్రిన్ ను కిలో రూ. 1.5 కోట్లకు విక్రయిస్తున్నారు. ఆ దేశాలకు పెద్ద మొత్తంలో సూడోపెడ్రిన్ పంపుతున్నట్లు ఎన్సీబీ సమాచారం అందింది. దీనిని హెల్త్ మిక్స్ పౌడర్స్, కొబ్బరి సంబంధిత ఆహారంలో కలిపి సముద్ర మార్గాల్లో రవాణా చేస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో ఈ డ్రగ్ మాఫియా కదలికలపై ఎన్సీబీ అధికారులు నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో సరకును ఆస్ట్రేలియాకు పంపడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి ఫిబ్రవరి 15న పశ్చిమ ఢిల్లీలోని దారాపుర్‌లోని గోదాంలో తనిఖీలు చేపట్టారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఎన్సీబీ అధికారులు అరెస్టు చేశారు. వీరి నుంచి దాదాపు 50 కిలోల సూడోపెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు ఎన్సీబీ విచారణలో తేలింది. ఈ ముఠా ఇప్పటి వరకు 3,500 కిలోల సూడోఫెడ్రిను ఎగుమతి చేశారని.. దాని విలువ సుమారు రూ. 2 వేల కోట్లకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఈ డ్రగ్ ముఠా వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాత కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడిని పట్టుకునేందుకు ఎన్సీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. త్వరలోనే అతడి ఫొటోను విడుదల చేస్తామని పోలీస్ అధికారులు వెల్లడించారు.

## మీడియా అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం ప్రజాపక్షం 'ఎడిటర్' గా ఉన్నారు. కాగా.. అంతకుముందు అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియమితులవడం ఇది రెండోసారి. ఉమ్మడి నల్లగొండ జిల్లా పల్లెపహాడ్ గ్రామానికి చెందిన



కలిమికొలన్ శ్రీనివాస్‌రెడ్డి సీపీఐ అనుబంధ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నాయకునిగా పని చేశారు. 'విశాలాంధ్ర' దిన పత్రిక స్టాఫ్ రిపోర్టర్‌గా పత్రికా రంగంలోకి ప్రవేశించి ఆ పత్రికలో ఎడిటర్ స్థాయికి ఎదిగారు. దాదాపు ఐదు దశాబ్దాల నుంచి పత్రికా రంగంలో కొనసాగుతున్న శ్రీనివాస్‌రెడ్డి జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర, జాతీయ నాయకునిగా అనేక పదవులు నిర్వహించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షునిగా, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, రెండు పర్యాయాలు ప్రెస్ కౌన్సిల్ ఇండియా సభ్యునిగా పని చేశారు. ప్రస్తుతం 'ప్రజాపక్షం' పత్రికకు ఎడిటర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులవడంపై జర్నలిస్టు సంఘాల నాయకులు, పలువురు సీనియర్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సంప్రదాయ నృత్యప్రదర్శన..

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :**

అమెరికాలో భారత దేశం సాంప్రదాయ ప్రకారం తెలుగు నాట్యం భరతనాట్యం, కూచిపూడి సంస్కృత కార్యక్రమాలు ఆదివారం మెడల్ స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటన ప్రదర్శించిన చిన్నారులు సుమారు 50 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని చూడటానికి వందలాదిమంది పాల్గొనడం జరిగింది ఎంతో ఉత్సాహంగా భరతనాట్యము సంస్కృత కార్యక్రమము నిర్వహించారు వందలాది అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమము చూడటానికి పాల్గొనడం జరిగింది. మా ముద్దుల మనమరాలు చిన్నారి కొండ రుహానిక పాల్గొని భరతనాట్యం ఎంతో అద్భుతంగా చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు జనంపల్లి పురంధ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు



## ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**అల్లాదుర్గం ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో రేణుక



ఎల్లమ్మదేవతకు ఘనంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెండు మూడు రోజులపాటు వేడుకలు జరగనున్నాయి. వేడుకలు తిలకించడానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కేసు నమోదు చేయలేదని ఆందోళన

మా ప్రత్యర్థుల కేసు వేస్తే భూమి పత్రాలు తేవాలని పోలీసులు ఒత్తిడి చేస్తున్నారు

కొత్తూరు పోలీస్ స్టేషన్ ముందు పెంజర్ల కు చెందిన చాకలి బాలయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన

**కొత్తూరు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

భూతగాదుల విషయంలో తాము కేసు వేస్తే పోలీసులు పట్టించుకోలేదని కొత్తూరు మండలం చెందిన చాకలి బాలయ్య కొత్తూరు పోలీస్ స్టేషన్ ముందు ఆదివారం ఆందోళనకు దిగారు.వివరాల్లోకి వెళితే కొత్తూరు మండలంలోని పెంజర్ల సర్వేనెంబర్ 399లో తనకు 1.37 ఎకరాల




భూమి ఉందని తెలిపారు.ఆ భూమిలో ఉన్న నేమ్ ప్లేట్, బోరు మోటర్,స్టార్టర్లను నందిగామ సుధాకర్,మామిడి రాజేందర్ అనే వ్యక్తులు ఎత్తుకెళ్లారని ఆయన తెలిపారు.అలాగే అందులో 38 గుంటల భూమిని తాము లేని సమయంలో వేరే వాళ్లకు అమ్ముతామని చూపెడుతున్నారని చెప్పారు. తాము కుటుంబ సభ్యులతో కలిసి అక్కడకు వెళితే మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. అయితే తాము ఈ నెల 17న ఫిర్యాదు తీసుకుని వెళ్తే పోలీసులు తీసుకోలేదని తెలిపారు.తమ ప్రత్యర్థులైన నందిగామ సుధాకర్,మామిడి రాజేందర్లు తమపై ఈ నెల 22న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని అన్నారు.ఆ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి భూమి పత్రాలు తేవాలని పోలీసులు తమను ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు.40 ఏండ్లుగా పొజిషన్లో ఉన్న భూమిని లాక్కునేందుకు కుట్ర చేస్తున్నారని చెప్పారు.తమను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను డిమాండ్ చేశారు.

### తెలంగాణ ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

తెలంగాణ ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఈరోజు విడుదలయ్యాయి. వాటిని ఇంటర్మీడియట్ బోర్డు ఆన్ లైన్ లో విడుదల చేసింది. కాగా.. ఇంతకుముందు కళాశాలల ప్రిన్సిపాళ్ల లాగిన్ ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ కు అవకాశం ఉండేది. కానీ తాజాగా.. విద్యార్థులే నేరుగా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునేందుకు అవకాశాశ్ని కల్పించింది. అయితే.. అధికారిక వెబ్ సైట్ %ంఎఱవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% నుంచి విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది. ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు జరుగనున్నాయి. ఈ సంవత్సరంలో 9.8 లక్షల మందికి పైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారని బోర్డు తెలిపింది.

# వనపర్తిలో అక్రమ పద్ధతిలో ప్రెస్ క్లబ్ కు కుట్ర

### ఇళ్ళ స్థలాలు 3సార్లు పొందినోడూ ముందున్నాడు

### జర్నలిస్ట్ యూనియన్ల ముసుగులో ముందున్న బ్రోకర్ల,దగాకోరులు

### ఆ బ్రోకర్ల వల్లే జర్నలిస్టులకు అన్యాయం

### సీనియర్ జర్నలిస్టులు అంబటి స్వామి, లింగన్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి):**

జర్నలిస్ట్ యూనియన్ల ముసుగులో జర్నలిస్టుల ప్రయోజనానికి భంగం కలిగించి ఇళ్ళ స్థలాల్లో మోసం చేసిన ప్రబుద్ధులు కొంతమంది వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కమిటీ వేస్తున్నట్లు సమాచారం తమకు ఉందని వారి ఆటలు సాగనివ్వమని సీనియర్ జర్నలిస్టులు అంబటి స్వామి, కాటమోని లింగన్ గౌడ్ లు హెచ్చరించారు.తమ స్వప్రయోజనాల కోసం తోటి జర్నలిస్టుల జీవితాలను,ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టిన మోసకారుల ప్రయత్నాన్ని భగ్నం చేస్తూ వారి నిజస్వరుపాన్ని బయటపెడతామన్నారు. సహచర జర్నలిస్టుల ప్రయోజనం కోసమే పనిచేస్తున్నామని నామ్మిచ్చి మోసం చేస్తూ పబ్బం గడుపుకునే వారిపై చర్యలు తీసుకొని,అలాంటి వారికి గుర్తింపు, ప్రాధాన్యత ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ఎమ్మెల్యే గార్లకు ఆధారాలతో పిర్యాదు చేయనున్నామని వారిపై నిఘా ఏర్పాటు చేసి క్రింది స్థాయి అధికారులను అప్రమత్తం చేయాల్సిందిగా వారిని కొరుతామన్నారు.నూతనంగా ప్రెస్ క్లబ్ వేయాలనుకున్న వారి దృష్టిలో అక్రిడేషన్ కలిగిన వారు జర్ణలిస్టులైనప్పుడు ఇటీవల అక్రమ పద్ధతిలో మాజీ మంత్రిగారిని తప్పుదోవ పట్టించి పంపిణీ చేసిన ఇళ్ళ స్థలాల్లో అక్రిడేషన్ ఉన్న వారికి ఎందుకు ప్రాధాన్యం ఇవ్వలేదని వారు ప్రశ్నంచారు.జర్నలిస్టులపై చిత్తశుద్ధి కలిగిన నాయకులుగా చలామణి అవుతూ ఊసరవిల్లుల్లా ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ వారి బ్రోకరిజానికి సై అంటే అక్రిడేషన్ ఉన్నా, లేకున్నా జర్నలిస్టు



లేకుంటే అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టుగా గ్లోబల్ ప్రచారం చేస్తూ అందరిని అయోమయానికి గురిచేస్తున్నామనే పైశాచిక ఆనందం పొందుతున్నారు.గతంలో 2,3 సార్లు ఇళ్ళ స్థలాల పట్టాలు పొంది వాటితో పాటు ఇటీవల ఎన్నికల ముందు హడావిడిగా పంపిణీ చేసిన వాటిలో మళ్ళీ స్థలాలు పొంది నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేసిన దుర్మార్గులు ఎవరని వారు ప్రశ్నించారు.ఇలాంటి వంకర పనులకు కారకులు ఎవరని వారు ఎంతటి వారైనా క్షమించరాదని,తమ తోటి సహచరులని,ఒకే వృత్తిలో కలిసి పనిచేసే వారిమనే విషయాన్ని మరిచి కుట్ర బుద్ధితో వారి నైజం బయటపెట్టుకున్న దొంగలను గుర్తించి సమాజం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.జర్నిస్టుల మధ్యే ఉంటూ మేమే అసలైన జర్ణలిస్టులం అంటూ వారి ప్రయోజనానికి భంగం కలిగిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా అక్రమార్జనకు పాల్పడి జర్ణలిజాన్ని భ్రస్టుపట్టిస్తున్న దొంగలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని వారు సూచించారు.పాత్రికేయ వృత్తిపై అవగాహన లేనివారు ప్రెస్ క్లబ్ ఎన్నికకు నిబంధనలు తయారు చేస్తున్నారని దొంగ తనానికి పాల్పడ్డ వాడు దొంగ దొంగ అని కేరింతలు పెట్టినట్లుందని వారు ఎద్దేవా చేశారు.ఇప్పటి వరకు జర్నలిస్టుల ప్రయోజనాలకు యూనియన్ల ముసుగులో ఇబ్బందులు కలిగించిన వారు ఆటలు ఆపాలని ఇక తమ ఆటలు సాగవని వారిని హెచ్చరించారు.

# మార్మోగిన శివనామస్మరణము

### కనుల పండుగగా సాగిన శివ స్వాముల మహా పడిపూజ

**జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణములో శివ నామ



స్మరణతో ప్రదీప్ స్వామి నిలయం మార్మోగింది. జహీరాబాద్ పట్టణములో ప్రదీప్ స్వామి నివాసంలో ఆదివారం శివ స్వాముల పడి పూజా కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ కైలాసగిరి పుజ్యారి గణేష్ స్వామి శివలింగానికి అభిషేకం నిర్వహించి పూజ్య కార్యక్రమం ప్రారంభించారు. జహీరాబాద్, వివిధ గ్రామాలకు చెందిన శివ స్వాముల గురు స్వాముల అధ్వర్యంలో ఈ శివ స్వాముల పడి పూజ్య నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. అనంతరం శివపార్వతుల ద్వాదశ మహా రుద్రాభిషేకం నిర్వహించారు. 12 జ్యోతిర్లింగాల పడిమెట్ల పై ఒక్కొక్కటిగా హారతి కర్పూరం వెలిగిస్తూ పూజా కార్యక్రమం జరిపించారు. శివ స్వాములు వేసిన దండకాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ స్వామి, ప్రవీణ్, గురు స్వాములు ప్రేమ్ స్వామి, మల్లు స్వామి, సునీల్ స్వామి, శరత్, మహేష్, హరికృష్ణ, నాగేష్, సుభాష్, అప్పు, రాజశేఖర్ రెడ్డి, శీను, ఆకాష్, రవి స్వాములు భక్తులు పాల్గొన్నారు

# పత్తి రైతు చిత్తు!

- -పత్తి కొనుగోలు ప్రైవేట్ మార్కెట్ సిండికేట్ మాఫియా.
- - అమలుకు నోచుకోని మార్కెట్ కమిటీ చర్యలు సీసీఐ కొనుగోలు విధానాలు!
- - అందిన కాడికి దోచుకుంటున్న వ్యాపారస్తులు .
- - క్వింటాలుకు 6000 నుండి 6500 రు. వరకే.
- - ఈ సంవత్సరం తగ్గిన పంట దిగుబడి, ప్రభుత్వము కొనుగోలు ధరలు.
- - పెరిగిన పెట్టుబడులు తగ్గిన దిగుబడులు.

**మునిపల్లి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

మునిపల్లి ,రాయికోడు మండలాలను కలిపి ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ నిర్లక్ష్యంగా మారి సిండికేట్ గా వ్యవహరిస్తుంది. ప్రభుత్వము నిర్ణయించిన పంటల ధరలను అమలు చేయాల్సిన మార్కెట్ కమిటీ అధికారులు, ప్రతినిధులు, బాధ్యతలను విస్మరించి లక్ష్యాలను పూర్తిగా వదిలేసి వ్యాపారులకు అనుకూలంగా మారిందని రైతులకు శాపంగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. మునిపల్లి రాయికోడు మండలాల్లో పత్తి పంట సాగు మెజార్టీ స్థాయిలో సాగు అవుతుంది. దీనిని ఆసరాగా చేసుకున్న పార్టిలైజర్స్ నిర్వాహకులు మార్కెట్ కమిటీలకు వరంగా మారిందనే విమర్శలు వస్తున్నాయి. ఫర్టిలైజర్స్ ను అధిక ధరలకు విక్రయిస్తూ తక్కువ ధరలకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. కింటాలుకు మద్దతు ధర ప్రభుత్వం ఏడు వేలకు పైగా నిర్ణయిస్తే ఫర్టిలైజర్ నిర్వాహకులు దళారులు ఇష్టానుసారంగా 6000 నుండి 6500 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.



## ఘనంగా అట్టుకల్ పొంగల్ పండుగ వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ దేవీనగర్ కేరళ కాలనీ లో నివాసముంటున్న మలయాలీలు ప్రతి సంవత్సరం ఇదే మాసాన అట్టుకల్ పొంగల్ అనే



పండుగను మహిళలు సాంప్రదాయభద్ధంగా నిర్వహిస్తుంటారు. అరటిపండ్లు, బెల్లం, అన్నం, నెయ్యి లతో ప్రసాదాన్ని తయారుచేసి, అన్నప్రాసదాలను ప్రతి ఒక్కరు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి పోచమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవీనగర్ వాసులకు, కేరళ ప్రజలందరికి అట్టుకల్ పొంగల్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ కేరళ కాలనీ అధ్యక్షులు ఎం కె బాబు, నవోద్య, విజయ్ కుమార్, మంగళన్, అప్పచెన్, మేఘ, రమేష్, కాంగ్రెస్ నాయకులు, మేకల సుదర్శన్, మేకల రమేష్, యుగంధర్, నరేందర్ చున్ను పాషా, నయీమ్ మొహమ్మద్, కావేటి నాగార్జున, కృష్ణవేణి పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డిని నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు....

### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కూకట్ పల్లి జాయింట్ సెక్రెటరీ జయ కుమార్ గుప్తా...

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఐజేయూ అనుబంధ సంస్థ అయిన టీయూడబ్ల్యూజే కూకట్ పల్లి జాయింట్ సెక్రటరీ ఎల్లకొండ జై కుమార్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రతిక్షణం పాటుపడే శ్రీనివాస్ రెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కూకట్ పల్లి జర్నలిస్టుల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గత 10 సంవత్సరాలుగా ఎదురుకొంటున్న జర్నలిస్ట్ ల సమస్యలు తెలిసిన శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపజేస్తారని ఆకాంశిస్తూ మరోమారు శుభాకాంక్షలు తెలియజేశారు.



## నూతన ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కలిసిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

### చిన్నారెడ్డిని సన్మానించిన డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి,గోనె ప్రతాప్ రెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):** ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గా నియమించబడిన మాజీ మంత్రి చిన్నారెడ్డిని చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింపుల సత్యనారాయణ, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ముడిమ్యల పిఎసిఎస్ ఛైర్మెన్ గోనె ప్రతాపరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుక్కన్న గారి శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సంత్ సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**ఆమనగల్ ప్రతినిధి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం కేంద్రంలో జరిగిన 285వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు,ఆదివారం అమనగల్లు పట్టణంలోని సేవాలాల్ మహరాజ్ గుట్ట వద్ద జరిగిన సేవాలాల్ 285వ.జయంతి ఉత్సావాల్లో పాల్గొని గిరిజన ప్రజలందరికీ సేవాలాల్ మహరాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం సేవాలాల్ ఎంతో కృషి చేశారన్నారు.గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్



మహారాజ్ అన్నారు.సమాజంలో ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సాంఘిక దూరచరాలు రూపుమాపేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు, బ్రిటిష్ పరిపాలనపై పోరాటం చేస్తూ దేశ స్వాతంత్ర్యానికి తన వంతు పాత్ర పోషించారన్నారు.గిరిజన జాతీకి మార్గదర్శిగా జాతీ కోసం సేవ చేసిన గొప్పవ్యక్తి అన్నారు,సేవాలాల్ మహరాజ్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు,సేవాలాల్ మహరాజ్ ఆలోచన విధానాన్ని స్వీకరించి వారి అడుగుజాడల్లో ముందుకు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజాప్రతినిధులు. గిరిజన అధికారులు .గిరిజన నాయకులు. యూవకులు. మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మహబూబ్నగర్ నుండి సంగారెడ్డి జిల్లాకు తరలివచ్చిన గొర్రెల కాపరులు

**- మేత నీరు దొరుకుతుందనే అవకాశంతో ప్రతి సంవత్సరము వలస బాట.**
**- డిసెంబర్ ,జనవరి నెల మొదలుకొని ఏప్రిల్, మే నెలాఖరు వరకు ఇక్కడే.**

**మునిపల్లి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** మహబూబ్ నగర్ ,నిజామాబాద్, నిజాంసాగర్ ప్రాంతాల నుండి సంగారెడ్డి జిల్లాకు గొర్రెల కాపరులు ప్రతి సంవత్సరము మేత, నీరు కోసం వలస వస్తుంటారు. ఈ సంవత్సరము కూడా డిసెంబర్, జనవరి నెలల నుండి మొదలుకొని ఏప్రిల్, మే నెలాఖరు వరకు వలస వచ్చి గొర్రెలను మేపుకుంటారు. ఈ ప్రాంతంలో పత్తి పంట ప్రధానంగా వేల ఎకరాల్లో సాగు





అవుతుంది. అలాగే సింగూర్ ప్రాజెక్టులో త్రాగునీరు పుష్కలంగా అనుకూలంగా ఉంటుంది. వాగులు వంకల్లో త్రాగునీరు , మేత లభిస్తుంది. దీంతో గొల్ల ,కురుమలు ఈ ప్రాంతాలకు వలసలు వస్తూ లబ్ధి పొందుతున్నారు.పత్తి పంట తీసేసాక పంట తీసిన చేలల్లో గొర్రెలను మేపుతు రాత్రి పూట మందలను వేస్తుంటారు. గొర్రెల మందలు వేస్తే గొర్రెల సంఖ్య రోజువారిగా తగిన డబ్బులు, దాన్యం గొర్రెల కాపరులు భూ యజమానుల నుండి సేకరిస్తుంటారు. దీంతో భూములు సారవంతం కావటం పంట దిగుబడులు పెరగటం గొల్ల కురుమలకు గొర్రెల ద్వారా లాభాలు అర్జిస్తుంటారు.

## కేటీఆర్ కు స్వాగతం పలికిన తలకొండపల్లి జడ్పీటిసి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**ఆమనగల్ ప్రతినిధి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల మీదుగా అచ్చంపేట పట్టణంలో ఆదివారం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి టిఆర్ఎస్



పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అచ్చంపేటకు వెళ్తున్నారు ఈ సందర్భంగా కడ్తాల్ సమీపంలో ఆయనకు తలకొండపల్లి జడ్పీటిసి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు తో గంప వెంకటేష్ కర్తాల్ జెడ్పీటిసి దశరథ్ నాయక్ గోలి శ్రీనివాసరెడ్డి హెచ్ ఆర్ మహేష్ పలుగురు నాయకులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా కార్యకర్తలతో కొద్దిసేపు మాట్లాడి అచ్చంపేటకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తోవ్వేశారు వదిలేశారు!

- ఎన్నికల సమయంలో హడావిడిగా పాత రోడ్లను తవ్వేసి ప్రస్తుతం అలాగే వదిలేశారు.
- రోడ్లు బాగు చేసి ప్రయాణ సమస్యలు తీర్చాలి!

**మునిపల్లి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ నెలకు ముందుగా మంజూరైనట్లు ప్రకటించి రోడ్లను తవ్వేశారు. ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామని



ప్రచారం చేశారు. దీంతో రోడ్లు పూర్తవుతాయని ప్రజలు భావించారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే అప్పటినుండి ఇప్పటివరకు రోడ్ల పరిస్థితిపై ఎవరు స్పందించకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మునిపల్లి చౌరస్తా నుండి సింగూర్ ప్రాజెక్టు వరకు తాటిపల్లి నుండి మక్త క్యాసారం, కల్లపల్లి బేలూరు ,పిల్లోడి గ్రామాలకు 10 నుండి 12 కిలోమీటర్ల దూరంలో రోడ్లను పూర్తిగా తవ్వేయడంతో ప్రస్తుతం ప్రయాణం నరకయాతనగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లను బాగు చేయాలని ప్రయాణ సమస్యలు తీర్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## షిరిడి సాయి సంస్థాన్ భాగ్యాలత జనరల్ బాడీ లో నూతన కమిటీ ఎన్నిక

**వనస్థలిపురం 25 ప్రజా జ్యోతి**

షిరిడి సాయి సంస్థాన్ భాగ్యాలత వనస్థలిపురంలోని జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ బాడీ లో నూతన కమిటీ ఎన్నుకోబడినది. అధ్యక్షులుగా జి సీతారాం, ఆర్గనైజేషన్ సెక్రటరీగా యానాల కృష్ణారెడ్డి, మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ అహనిశలు ఆలయ అభివృద్ధికి పాటుపడతామని తెలియజేశారు. జనరల్ సెక్రెటరీగా ఏ రామకృష్ణ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ కట్ట బాలరాజు గౌడ్, ట్రెజరర్ గా బాలకృష్ణ ,ఎన్నుకోవడం జరిగింది



## బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలోకి కుంచం శివకుమార్ గుప్త

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో 50 మంది తన అనుచరులతో చేరిక

**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచం శివకుమార్ ఆ పార్టీకి రాజీనామా చేసి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి కుంచం శివకుమార్ గుప్తకు పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.మంత్రి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.కుంచం శివకుమార్ గుప్తా



మాట్లాడుతూ..సీఎం రేవంత్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కుంచం శివకుమార్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరెల్ల టిఆర్ఎస్ నాయకులు, యూసుఫ్,నాగరాజు,గోపాల్, శ్రీను,మంగలి జంగయ్య ,మంగలి శ్రీనివాస్, బలరాజ్ , యది, కండికొండ శ్రీను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జవహర్ నగర్) ప్రజా జ్యోతి ప్రతినిధి 25:**
మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఈ రోజు బేషరతుగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్



మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో ఈరోజు 16 మంది కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సందర్భంగా నాయకులు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జవహర్ నగర్ అభివృద్ధి లక్ష్యంగా భేషరతుగా మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామనే సంస్కృతి బి ఆర్ ఎస్ పార్టీతోనే పుట్టిందని, దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తుందని తెలిపారు. అధికార పార్టీలోకి వస్తేనే అభివృద్ధి అనే నినాదం టిఆర్ఎస్ పార్టీ సృష్టించిందని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే ఉందని తెలిపారు. మా సొంత ప్రయోజనాలకు కాకుండా అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి నిధులు వస్తాయని, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి ఇలాగే ఆగిపోతుంది అనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నాము అని అన్నారు. హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన అందించే విధంగా తామంతా కృషి చేస్తామని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పుడు పెచ్చులు పడతాయో? ఎప్పుడు కూలిపోతాయో ?

- శిథిలావస్థలో అంతారం ఉన్నత పాఠశాల.
- క్షణ క్షణం భయం గుప్పిట్లో విద్యార్థులు.
- 2014 సంవత్సరం నుండి ఇదే పరిస్థితి.
- హామీలు ఇస్తున్నారే తప్ప ఎవరు పట్టించుకోవడం లేదు.
- మంత్రి గారూ మా సమస్యలు తీర్చండి సారు!

**అదో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరుకే ప్రభుత్వ ఉన్నత పాఠశాల తప్ప తీరులో మాత్రం అద్వానకర పరిస్థితుల్లో కొనసాగుతుంది. పక్కా భవనం మినహా మిగతా సమస్యలు మన చేతుల్లోనే ఉంటాయి. కాస్త ఆలోచిస్తే కొన్ని సర్దుకపోవచ్చు. కానీ ఎవరు ఎంత ఆలోచించినా ఎవరు ఏమి చేయలేని పరిస్థితుల్లో సంవత్సరాల నుండి ఇలాగే కొనసాగుతుంది. (ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం)**

**మునిపల్లి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**







వివరాల్లోకి వెళ్తే:- మునిపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉంది.ఇందులో ఆరవ తరగతి లో 9 బాలురు, ముగ్గురు బాలికలు, ఏడవ తరగతిలో ఆరుగురు బాలికలు ,ఆరుగురు బాలురు,9వ తరగతిలో బాలురు ఒకరు, బాలికలు ఏడుగురు. పదవ తరగతిలో బాలురు ఇద్దరు, బాలికలు ఏడుగురు మొత్తం బాలికలు 32 బాలురు 24 మంది మొత్తం 56 గురు ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఉపాధ్యాయులు ఏడు గురు ఉన్నారు. పాఠశాలలోని సమస్యలపై ప్రతిసారి జిల్లా జడ్పీ చైర్మన్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే, మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు వివరించిన స్పందన లేదు. హామీలు ఇస్తున్నారే తప్ప అమలుకు నోచుకోవటం లేదని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం మంజూరై పనులు ప్రారంభించినా కేవలం పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయాయి. పాఠశాలలో ఉన్న త్రాగునీటి చేతిపంపు పాడైంది. భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ పాఠశాల క్షణక్షణం భయం భయంగా పెచ్చులు ఊడి పడుతున్నాయి. పాఠశాలలో మొత్తం ఆరు తరగతి గదులు ఉండగా అన్నీ కూడా ఇదే దుస్థితిలో ఉంది. గోడలు బీటలు వారి వర్షపు నీరు తరగతి గదుల్లోకి వస్తుందని పైకప్పులు ఊడిపోతున్నాయని ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందోనని ప్రతిరోజు ప్రతిక్షణం భయం గుప్పిట్లో గడుపుతున్నామని విద్యార్థులు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలో చేరడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు భయపడుతున్నారని, అందుకే విద్యార్థుల సంఖ్య ఏటికేటా తగ్గుతుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనం మినహా ఏ సమస్యలున్న సర్దుకుపోయేవారిమని ముఖ్యంగా విద్యార్థులు కూర్చునే నీడ స్కూలు భవనం ఇలా ఉంటే మేము ఏమీ చేస్తామని ఉపాధ్యాయులు అంటున్నారు. సంబంధిత అధికారులు,



ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన భవనం నిర్మించాలని సమస్యల్ని పరిష్కరించాలని విద్యార్థులు, చదువుకునేలా చూడాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# చేవెళ్లలో జరిగే సీఎం సభకు సన్నాహక సమావేశం

చేవెళ్ల సభలో రెండు గ్యారెంటీ పథకాలను ప్రారంభించనున్న ప్రియాంక గాంధీ

ప్రజల ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ పాలన.. అన్ని పార్టీల నాయకులు పాల్గొనాలని పిలుపు

కార్యకర్తల సమావేశంలో ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహాక సమావేశం కెసిఆర్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఐటీ శాఖ మంత్రి దూద్దిల్ల



శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలను పక్కాగా ప్రజలందరికీ అందిస్తామన్నారు. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేశామని మరో రెండు పథకాలను చేవెళ్ల మండల కేంద్రంలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 27 న మంగళవారం నాడు ప్రియాంక గాంధీ చేతుల మీదగా సీఎం రేవంత్ రెడ్డి 200 యూనిట్ల ఫ్రీ కరెంట్,500 రూపాయలకు గ్యాస్ పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై మంచి భరోసా ఉందని ప్రజల ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని గెలిచాములే అన్నట్టుగా ఉంటే కాదుప్రభుత్వం ఉన్నప్పుడే నాయకులు కార్యకర్తలు కష్టపడితే ఇంకా 20 సంవత్సరాల దాక కాంగ్రెస్ పార్టీకి ఢోకా లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తల నాయకులు పని చేశారో రెట్టింపు ఉత్సవంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై ప్రతిపక్షలు బురదజల్లే పని తప్ప ఇంకేమీ లేదని ఒక్క ఏడాది వరకు కాంగ్రెస్ ను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రతిపక్షాల టీవీ,పత్రికలలో వచ్చే అవాస్తవాలను ఎప్పటికప్పుడు పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టాలని,ఈ సభకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలు హాజరవ్వాలని కోరమన్నారు.చేవెళ్ల పార్లమెంటు స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు సభకు భారీ జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఫామెన భీమ్ భరత్, రాజేంద్రనగర్ ఇన్చార్జి నరేందర్, శేరిలింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, పంచాయతీ రాజ్ సంఘటన్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ కిరణ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి,పిసిసి జనరల్ సెక్రెటరీ జ్యోస్న రెడ్డి, సొసైటీ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి,గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, సున్నపు వసంతం, చింపుల సత్యనారాయణ, షాబాద్ దర్శన్, రాచమల్ల సిద్దేశ్వర్, కడుమూరి ఆనందం, వీరేందర్ రెడ్డి, కోట రాజు, ఉదయ మోహన్ రెడ్డి, జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి,అజస్, వెంకట్ రెడ్డి, రఘువీరా రెడ్డి, కుంచం కుమార్,మాణిక్యం, శ్రీనివాస్, చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య నాయకులు, నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రక్షణ కల్పించాలని పోలీస్ ఆశ్రయించిన ప్రేమ జంట

**శంషాబాద్ ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**
శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతుప్పర తండాకు చెందిన ప్రేమించి పెండ్లి చేసుకున్న ప్రేమ జంటకు రక్షణ



లేకపోవడంతో శంషాబాద్ మండల్ షాపూర్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు,శంషాబాద్ మండల్ పెద్ద తుప్పర తాండ గ్రామానికి చెందిన మేజర్ అయిన కేతావత్ నరసింహ వయసు(28)తండ్రి కేతావత్ కోటియ,శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సతంరాయి తాండ అంగోత్ శ్రావ్య వయసు(20) తండ్రి అంగోత్ బాద్రు తల్లి కల గత నాలుగు సంవత్సరాలుగా నుండి ప్రేమించుకుంటున్నారు, ఇంటి పెద్దలను ఆశ్రయించి పెండ్లి చేయమని కోరారు, పెద్దలు ఒప్పుకోపోవడంతో ఇరువులు మేజర్ అవడంతో షాద్నగర్ కంసంపల్లీ గ్రామము లక్ష్మీ నరసింహా స్వామి టెంపుల్ 24/2/2024 వివాహం చేసుకున్నారు, శ్రావ్య తల్లిదండ్రుల వారి బంధువుల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ప్రేమ జంట శంషాబాద్ మండల్జ్ షాపూర్ పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు, తమకు తమ కుటుంబ సభ్యుల నుంచి రక్షణ కల్పించాలని కోరిన ప్రేమ జంట

## సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ మండలం యూత్ అధ్యక్షులు సనుప సుదర్శన్

**గూడూరు ఫిబ్రవరి 25: (ప్రజా జ్యోతి)**
గూడూరు మండలంలో దామరవంచ గ్రామంలో ఆదివారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు తో సిసి రోడ్డు శంకుస్థాపన కాంగ్రెస్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ చేశారు ఈ సందర్భంగా యూత్ ఉపాధ్యక్షులు సనుప సుదర్శన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేస్తుందని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని వారు అన్నారు త్వరలో ఎంపీ ఎలక్షన్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు దామరవంచ గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వారు ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ మాజీ సర్పంచ్ బానోత్ శంకర్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బంగారి సుధాకర్ దారం మహేందర్ గాదే సోమిరెడ్డి గాదే విజిరెడ్డి గాదే రవీందర్ రెడ్డి మాజీ వార్డు సభ్యుడు బిక్కు యాకూబ్ పాషా జక్కస్వామి దారం జానీ నునావత్ శ్రీను మాజీ సర్పంచి శంకర్ చక్రు తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగరాజు కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాజు ఉకే కృష్ణ గుడిమెట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మండలానికి అంబులెన్స్ సేవలు లేనట్లేనా..?

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అందించిన అంబులెన్స్ జాడేది..
- అంబులెన్స్ ప్రారంభించి ఆరునెలలు కావస్తున్న సేవలంచడలంలో విఫలం
- ఎన్నో ప్రమాదాలు.. ఎన్నో ఆపదలు అదుకోని అంబులెన్స్

**ఇనుగుర్తి ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**
మండలం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రజలకు ఇబ్బంది తప్పడం లేదు.12 గ్రామాలతో మండలం ఏర్పడింది అని చెప్పుకోవడానికే కాని ఆపద వస్తే ఆదుకోవడానికి కనీస సౌకర్యాలు మండలంలో లేకపోవడం చాలా బాధాకరం.వివరాలలోకి వెలితే మండలం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ పరంగా ఇనుగుర్తి మండలానికి అంబులెన్స్ అందలేదు.గత ఆరు నెలల క్రితం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్,వద్దిరాజు కిషన్ తో పాటు కొంత మంది ప్రముఖులు ప్రారంభించారు.ప్రారంభం వరకు సరే తెల్లరి నుండి అంబులెన్స్ జాడ మాత్రం కనబడటం లేదు.కనీసం ఒక రోజు కూడా మండలంలో సేవలందించలేదు.మండల పరిధిలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న,అత్యవసర సేవలు అందించడానికి అంబులెన్స్ లేదని,నామ మాత్రపు మండలంగా కొనసాగుతుందని,కేవలం ప్రచారం, పబ్లిసిటీ కోసమే అంబులెన్స్ ప్రారంభించారా అంటు ప్రజలు మండిపడుతున్నారు.శనివారం రోజున అయ్యగారి గ్రామ సమీపంలో రోడ్డుప్రమాదం జరిగి తీవ్ర గాయాలయ్యాయి.సదరు వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్ళడానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ద్విచక్ర వాహనం పై ఆసుపత్రికి తీసుకెళ్లారు

**డాక్టర్ దరావత్ సురేష్ వివరణ...**
పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండలానికి అందిచిన అంబులెన్స్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రారంభించింది వాస్తవమే కాని అధికారికంగా అంబులెన్స్ ను మాకు ఓప్పజెప్పలేదు.కనీసం అంబులెన్స్ ఎక్కడ ఉందో కూడా




మాకు సమాచారం లేదు.అప్పటి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి తిరిగి తీసుకెళ్ళారు.అంబులెన్స్ మాకు అందిస్తే ప్రజలకు సేవలు అందించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు

# పార్లమెంట్ బరిలో అయ్యగారిపల్లి వాసి...

- భూక్య శోభన్ బాబు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు
- సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ బంజారా రత్న అవార్డు అందజేత
- డిల్లీ నుంచి గల్లీ వరకు వినిపిస్తున్న భూక్య శోభన్ బాబు పేరు
- కాంగ్రెస్ పార్టీ డిల్లీ పెద్దల పరీశినలో భూక్య శోభన్ బాబు

**ఇనుగుర్తి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**
మహబూబాబాద్ పార్లమెంట్ నుండి అనేక మంది సీట్లు ఆశీస్తున్న ఓ యువనేత పేరు హట్ టాఫిగా నిలుస్తుంది.డిల్లీ నుంచి మానుకోట గల్లీ వరకు ప్రజల నోళ్లలో నాలుతున్న ఆ యువనేత పేరే భూక్య శోభన్ బాబు.కాంగ్రెస్ వర్గాలలో ప్రస్తుతం చర్చలలో ఉన్న భూక్య శోభన్ బాబు మహబూబాబాద్ కు స్థానికుడు,పక్కా లోకల్ ఆమ్ ఆద్మీ పార్టీకి,తెలంగాణ కోశాధికారి,రెండు యెల్లుగా యాప్ లో చూరుకైన నేత.37ఎల్ల వయస్సులోనే వ్యాపార వెత్తగా గుర్తింపు తెచ్చుకున్నాడు.భూక్య శోభన్ బాబు బలమైన కుటుంబ నేపథ్యం బలగం ఉన్న మాస్ లీడర్ కూడా మానుకోట పార్లమెంట్ సీటుకు పోటి పడుతున్న కాంగ్రెస్ నేతలతో పాటు భూక్య శోభన్ బాబు పేరు సైతం హైద్రాబాద్ లోను,హస్తినలోను గట్టి సౌండ్ ఇస్తుందని చెబుతున్నారు.కాంగ్రెస్ లో చేరి ఎంపిగా పోటి చేస్తానని,డిల్లీ కాంగ్రెస్ సర్కిల్ లో చక్కెర్లు కోడుతుందటా,ఆమ్ ఆద్మీ నేతగా మానుకోట లో డోర్ టు డోర్ ప్రచారం చేశారు.లోక్ సభ పరిధిలోని అనేక పరిచయాలు ఉన్నాయి.జిల్లా రాష్ట్రస్థాయి లోనే కాదు,డిల్లీ కాంగ్రెస్ నేతలలోను సన్నిహిత సంబంధాలు ఉన్న నాయకుడు.కాంగ్రెస్ పార్టీ ఎంపి సీటు కోసం దాదాపు నలబై మంది దరఖాస్తు చేసుకున్నారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికలకు మరింత ప్రతిష్టాత్మకంగా భావిస్తుందటంతో గెలుపు గుర్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది.మహబూబాబాద్ ఎస్టీ నియోజకవర్గం అయిన,కాంగ్రెస్ నిర్దేశించిన అన్ని పార మిటర్స్ కు భూక్య శోభన్ బాబు సరిపోతున్నట్లు రిపోర్ట్స్ వెల్లినట్లు సమాచారం.సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత తిరిగి బిఆర్ఎస్ పార్టీ నుండి పోటి చేసే అవకాశం ఉంది.కాని ఆమెకు సొంత పార్టీ నేతలతోనే పోసగని పరిస్థితి,మాజీ ఎమ్మెల్యే తో గత ఐద్దెల్ల కాలంలో ఎలాంటి గోడవలు జరిగాయో అంతా చూశారు.బిజెపి పార్టీ నుండి హుస్సేన్ నాయక్ బరిలో ఉంటారని ప్రచారం సాగుతుంది.ఇలా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకున్న తరువాత తమ దగ్గరికి వచ్చిన అప్లికేషన్ లను,కాంగ్రెస్ పార్టీ పరీశీలించిందట వాటి అన్నింటి కంటే పార్టీ నిర్వహించిన సర్వేల ద్వారా అందిన సర్వేలో భూక్య శోభన్ బాబు బయోడేటా మరింత మెరుగ్గా ఉందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు భావిస్తున్నారట,అందుకే శోభన్ బాబు ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించెందుకు తెరవెనుక జోరుగా ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తుంది.ఈ విషయంలో లోక్ సభ ఎన్నికల ఇంచార్జ్ గా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రత్యేక చోరవ తీసుకున్నట్లు సమాచారం.ఇక శోభన్ బాబు బయోడేటా విషయానికి వెలితే ఉస్మానియా క్యాంపస్ లో ఇంజనీరింగ్ పట్టా తీసుకున్నాడు.బెంగళూర్ లోని ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ లో మాస్టర్ ఆఫ్ సైన్స్ చేసిన విద్య వంతుడు.ఇప్పుడు భూక్య శోభన్ బాబుకు కలిసి వస్తాయని చెబుతున్నారు.ఇండియన్



స్కూల్ ఆఫ్ బిజినెస్ లో వ్యాపార మెలుకోలు నేర్చుకున్నారు.మూడెల్ల పాటు ఐబిఎంలో సాఫ్ట్ వేర్ గా పనిచేశాడు.తరువాత ఒక కంపెనీ పెట్టి తక్కువ సమయంలో సక్సెస్ సాదించారు.వ్యాపార వెత్తగా స్థిరపడ్డ భూక్య శోభన్ బాబు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వ్యాపార వేత్తగా గిరిజన య-ువతను వ్యాపార వేత్తగా తీర్చిదిద్దేందుకు స్థానికంగా మంచి పేరు సంపాదించుకున్నారు.స్కూల్ పిల్లలను మోటివెట్ చేయడానికి ఇన్ ఫ్యాక్ట్ అనే బ్యానర్ పై చెప్పటిన కార్యక్రమాలు చాలా పాపులర్ అయ్యాయి.కోవిడ్ సమయంలో లక్షలాది మందికి నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సేవలకు గుర్తింపుగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ నుండి బంజార రత్న అవార్డు తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ప్రజలకు సేవ చేయాలి,వారిని ఆదుకోవాలి అనే తపన లోక్ సభ ప్రజల్లో ఆయనకు చేరువ చేసింది.ఇవ్వని కాంగ్రెస్ అభ్యర్థిగా భూక్య శోభన్ బాబుకు కలిసి వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో యువతను ప్రోత్సహిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికలో అనేక మంది యంగ్ స్టార్ కు సీటు ఇచ్చారు.గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు.పార్టీలో అనేక మంది సీనియర్లు ఉన్నపటికి ఈ మధ్య ఎమ్మెల్సీ,రాజ్యసభ ఎంపికలో పద్ధతి చూశాకా అందరికీ క్లారిటీ వస్తుంది.జన్నాల్లో గుర్తింపు,చూరుకుతనం,వివాద రహితుడైన లీడర్ చిక్కుతే వదులుకునేటట్లు లేదు కాంగ్రెస్ నాయకత్వం.భూక్య శోభన్ బాబు విషయంలో అదే జరుగుతుందని రాజకీయలకు సరికొత్త అడుగులు పడుతాయని అందరు విశ్వషిస్తున్నారు

## మహబూబాద్ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా గుండెబోయిన నాగమణి.

**గార్ల, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా బిజెపి మహిళ మోర్చ అధ్యక్షురాలిగా గార్ల మండలం సీతంపేట ఎంపీటీసీ శ్రీమతి గుండెబోయిన నాగమణి గారిని నియామిస్తు మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ యలమంచలి వెంకటేశ్వరరావు గారు నియమాక పత్రాన్ని ఈరోజు అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ మురళి , మరియు గార్ల మండల అధ్యక్షులు జశ్వంత్ ఠాగూర్ శ్రీను,వీర్యా తదితరులు పాల్గొన్నారు...

